# ‘తూర్పు’న గులాబీ జెండా ఎగురేస్తాం

- బీఆర్ఎస్ నేతలందరం సమష్టిగా పని చేసి విజయం సాధిస్తాం
- అసత్య ప్రచారాలను నమ్మొద్దు
- నేతలందరం కలిసే ముందుకెళ్తున్నం
- సీఎం కేసీఆర్ నాయకత్వంలో గొప్పగా అభివృద్ధి
- 28న కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయాలి
- శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్
- పాల్గొన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ, మేయర్



మాట్లాడుతున్న బండా ప్రకాశ్

వరంగల్, నవంబర్ 25 (నమస్తేతెలంగాణ): బీఆర్ఎస్‌లోని నేతలందరం సమష్టిగా పని చేసి, వరంగల్ తూర్పు నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురేస్తామని బీఆర్ఎస్ తూర్పు ఎన్నికల ఇన్‌చార్జి, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ స్పష్టం చేశారు. ఈ నెల 30న జరిగే పోలింగ్‌లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ తూర్పు అభ్యర్థి నన్నపునేని నరేందర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నరేందర్ ఆధ్వర్యంలో శనివారం వరంగల్‌లోని ఓ గార్డెన్‌లో తూర్పు నియోజకవర్గంలోని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్యనేతలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, మేయర్ గుండు సుధారాణి, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, సరోగసి బోర్డు మెంబర్ హరి రమాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండా ప్రకాశ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ గొప్పగా అభివృద్ధి చెందిందన్నారు. దేశంలో ఎక్కడాలేని సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవుతున్నట్లు గుర్తుచేశారు. ప్రస్తుత ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులందరం ఒక్కతాటిపై పని చేసి వరంగల్ తూర్పులో విజయ కేతనం ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

**ఎలాంటి గ్రూపుల్లేవు : బస్వరాజు సారయ్య**

ఎమ్మెల్యే నరేందర్ కార్పొరేటర్ స్థాయి నుంచి మేయర్, ఎమ్మెల్యేగా ఎదిగి చాలా గొప్పగా పని చేశారని, రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ నాయకత్వంలో వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య అన్నారు. కులమతాలకతీతంగా పని చేస్తున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ అన్నారు. రాష్ట్రంలో ఒక పార్టీ కులాలను రెచ్చగొడుతున్నదని, మరో పార్టీ మత కల్లోలాలు సృష్టించాలని చూస్తున్నదని, వారిని నమ్మొదని కోరారు. తమ పార్టీలో ఎలాంటి గ్రూపులు లేవని, నరేందర్ గెలుపునకు అందరం కలిసి పని చేస్తున్నట్లు చెప్పారు. అభ్యర్థి నరేందర్ మాట్లాడుతూ 2014 నుంచి 2018 వరకు పరిపాలించిన నాయకురాలు వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని గాలికొదిలేసిందన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నియోజకవర్గంలో రూ. 4100 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఆంధ్రా పాలకులు మన నాయకులను పని చేయనివ్వలేదని, మన అభివృద్ధికి సహకరించలేదని విమర్శించారు. ఐదేండ్లు అవకాశం ఇస్తే ఇక్కడ పని చేయకుండా పారిపోయినోళ్లు ప్రశాంతంగా ఉన్న తూర్పులో గూండాయిజం, రౌడీయిజం చేసే ప్రయత్నాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. 28న కేఎంసీ గ్రౌండ్‌లో నిర్వహించనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కోరారు. మేయర్ సుధారాణి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఎంతో ప్రగతి సాధించిందన్నారు. వరంగల్ తూర్పులో నరేందర్‌ను గెలిపిస్తామని స్పష్టం చేశారు. ఎంపీ పసునూరి దయాకర్ మాట్లాడుతూ నన్నపునేని ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత తూర్పు ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్ మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో ఎమ్మెల్యే నరేందర్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. మైనార్టీలపై ప్రేమతో సీఎం కేసీఆర్ ఈ నియోజకవర్గానికి అత్యధిక నిధులు కేటాయించారని గుర్తుచేశారు. ఈ అభివృద్ధి, సంక్షేమం ఇలానే కొనసాగాలంటే నరేందర్ గెలవాలని, కేసీఆర్ హ్యాట్రిక్ సాధించాలన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు, పార్టీ నేతలు పాల్గొన్నారు.



నరేందర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న హమాలీ కార్మికులు

## సీఎం కేసీఆర్ కార్మిక పక్షపాతి

కాశీబుగ్గ, నవంబర్ 25: సీఎం కేసీఆర్ కార్మిక, కర్షక పక్షపాతి అని బీఆర్ఎస్ వరంగల్ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ అన్నారు. శనివారం రాత్రి లక్ష్మీపురంలోని మోడల్ కూరగాయల మార్కెట్ ప్రాంగణంలో పట్టణ కూరగాయల మార్కెట్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండేది బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. నూతనంగా నిర్మించే ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో హమాలీలకు సౌకర్యంగా టాయిలెట్స్, విశ్రాంతి గృహం నిర్మిస్తామన్నారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తో మోసపోతే.. గోసపడ్తరు

- గతంలో అవకాశం ఇస్తే కాంగ్రెస్ ఏం చేసింది?
- మళ్లీ వస్తే రాష్ట్రం అంధకారమే..
- నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



కార్యకర్తలను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట, నవంబర్ 25: కాంగ్రెస్‌తో మోసపోతే ప్రజలు ఐదేళ్లు గోసపడ్తరని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సూచించారు. దుగ్గొండి మండలంలోని పీజీతండాకు చెందిన పది కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ నుంచి పెద్ది సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరాయి. నర్సంపేటలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వీరికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నదని విమర్శించారు. ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ఆ పార్టీ నేతలు కోరుతున్నారని, గతంలో అవకాశం ఇస్తే ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ఇప్పుడు అవకాశం కల్పిస్తున్న రాష్ట్రం అంధకారం కావడం ఖాయమన్నారు. రాష్ట్రంలో ఏ నిర్ణయం తీసుకోవాలన్నా ఢిల్లీపై ఆధారపడాల్సి వస్తుందని సూచించారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో లావుడ్యా చంద్రశేఖర్, నునావత్ శంకర్, లావుడ్యా రాజు, నునావత్ శ్రీనివాస్, లావుడ్యా రాజు, లావుడ్యా శ్రీకాంత్, లావుడ్యా వసురాం, లావుడ్యా రాజేందర్, శంకర్, రంజిత్ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపీపీ కాట్ల కోమలా భద్రయ్య, సర్పంచ్ మంగమ్మ, పార్టీ గ్రామ అధ్యక్షుడు రమేశ్‌నాయక్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, రాజశేఖర్, రాంధన్, రవి, రమేశ్, సల్మాన్, సరియ, బావుసింగ్ పాల్గొన్నారు.

## సీపీకి 20 సీఆర్పీఎఫ్ కేంద్ర బలగాల కంపెనీలు

సుబేదారి, నవంబర్ 25: రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల బందోబస్తు కోసం వరంగల్ పోలీసు కమిషనరేట్‌కు 20 సీఆర్పీఎఫ్ కేంద్ర బలగాల కంపెనీలు వచ్చాయి. ఇంతకుముందు 6 బీఎస్ఎఫ్ బలగాలు రాగా, శుక్రవారం సీపీకి 20 సీఆర్పీఎఫ్ బలగాలు వచ్చాయి. ఈ బలగాలను స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాలతోపాటుగా ములుగు, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లాలకు పంపించినట్లు పోలీసు అధికారులు తెలిపారు.

## బీఫార్మసీ రెండో సెమిస్టర్ పరీక్షలు వాయిదా

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 25: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 28న జరగాల్సిన బీఫార్మసీ రెండో సెమిస్టర్ పరీక్షను వాయిదా వేశామని, మళ్లీ డిసెంబర్ 5న నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ సీహెచ్.రాధిక తెలిపారు. విద్యార్థులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు.

## కోడ్ ఉల్లంఘనపై కేసులు

గిర్మాజీపేట, నవంబర్ 25: అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండిబజార్‌లోని కౌసర్ మసీదు వద్ద ఎన్నికల నియమావళిని అతిక్రమించి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నరేందర్, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొండా సురేఖ తన అనచరులతో వేర్వేరుగా ప్రచారం నిర్వహించారు. దీంతో ఎఫ్ఎస్‌టీ టీమ్ ఇన్‌చార్జి ప్రవీణ్‌చంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇంతెజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదు చేసినట్లు సీఐ ఎం శ్రీనివాస్ తెలిపారు.



మాజీ ఎమ్మెల్యే రమేశ్‌బాబును సన్మానిస్తున్న వైద్యులు

## దోనెపూడి రమేశ్‌బాబుకు సన్మానం

కాశీబుగ్గ, నవంబర్ 25: వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే దోనెపూడి రమేశ్‌బాబును శనివారం సంరక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మాజీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పోలా నటరాజు శాలువాతో సత్కరించారు. బీఆర్ఎస్ కార్యకర్త విజయ చికిత్స పొందుతున్న సందర్భంగా ఆయన దవాఖానను సందర్శించి పరామర్శించారు. అనంతరం వైద్యులు దీపక్, శ్రీనివాస్, చిమ్మని గోపితో కలిసి రమేశ్‌బాబును నటరాజు సత్కరించారు.

## మార్కెట్‌కు 9 రోజులు సెలవు

నర్సంపేట, నవంబర్ 25: నర్సంపేట వ్యవసాయ మార్కెట్‌కు తొమ్మిది రోజులు సెలవు ప్రకటించినట్లు పి.ప్రసాదరావు తెలిపారు. సోమవారం నుంచి డిసెంబర్ ఐదో తేదీ వరకు యార్డు సెలవులు ప్రకటించారు. తిరిగి వచ్చే నెల 6న మార్కెట్ పునప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. 27 కార్తీకపౌర్ణమి, గురునానక్ జయంతి, 28 నుంచి డిసెంబర్ 4 వరకు ఎన్నికల సందర్భంగా కలెక్టర్ ఆదేశాల మేరకు సెలువులు ప్రకటించారు. 5న వారాంతపు సెలువు. 6న పునఃప్రారంభం అవుతుందని తెలిపారు. సెలవు రోజుల్లో రైతులు మార్కెట్‌కు ఉత్పత్తులు తీసుకురావద్దని కోరారు.

## మహిళ లు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 25: మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని హైదరాబాద్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎస్.గ్లోరీ స్వరూప అన్నారు. నిట్ ఉమెన్ సెల్ జాతీయ మహిళా కమిషన్ మద్దతుతో ‘విన్నింగ్ స్ట్రాటజీస్ ఫర్ విమెన్ ప్రొఫెషనల్స్ ఇన్ హయ్యర్ ఎడ్యుకేషన్–రిఫ్లెక్షన్స్ టువర్డ్స్ కెపాసిటీ బిల్డింగ్’ అంశంపై ఒకరోజు సెమినార్ నిర్వహించారు. ముఖ్య అతిథి డాక్టర్ ఎస్.గ్లోరీ స్వరూప మాట్లాడుతూ 63 ఏళ్లుగా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రైజెస్ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నదని, పారిశ్రామికవేత్తలను తయారు చేసిందన్నారు. తెలంగాణ చీఫ్ ఇన్నోవేషన్ సెల్ డాక్టర్ శాంత టౌటమ్, డాక్టర్ కల్యాణి వల్లత్ తదితరులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

ఖిలావరంగల్, నవంబర్ 25: ఈ నెల 3న జరుగనున్న కౌంటింగ్ ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పీ ప్రావీణ్య అన్నారు. శనివారం వరంగల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్వోలు షేక్ రిజ్వాన్‌భాషా, అశ్వినీ తానాజీ వాకడే, కృష్ణవేణితో కలిసి కలెక్టర్ కౌంటింగ్ ఏర్పాట్లు, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై సమీక్షించారు. నర్సంపేట, వర్ధన్నపేట, వరంగల్ తూర్పు నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు ఏనుమాముల మార్కెట్ యార్డులో నిర్వహిస్తామని, అధికారులు అన్ని విషయాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.

## ఎల్‌బీ కళాశాలలో పోస్టల్ ఓటింగ్

**వినియోగించుకున్న 530 మంది**

వరంగల్, నవంబర్ 25: ఎన్నికలు, అత్యవసర విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగుల పోస్టల్ ఓటింగ్ ప్రక్రియ కొనసాగుతున్నది. బుధవారం ఎల్‌బీ కళాశాలలో ఏర్పాటు చేసిన నాలుగు పోలింగ్ కేంద్రాల్లో వరంగల్ తూర్పు, పశ్చిమ, వర్ధన్నపేట, పరకాల, నర్సంపేట నియోజవర్గాలకు చెందిన ఉద్యోగులు ఓటుహక్కు వినియోగించుకున్నారు. మొత్తం 1208 పోస్టల్ ఉండగా, ఇప్పటి వరకు 530 మంది ఓటు వేశారు. రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో 93 పోస్టల్ ఓట్లు వేయగా, ఎల్‌బీ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో 437 మంది ఓటు వేశారు. నర్సంపేట నియోజవర్గంలో 106, వరంగల్ తూర్పు 67, వర్ధన్నపేట 60, పశ్చిమ 138, పరకాల 34, ఇతర నియోజకవర్గాలకు చెందిన 32 మంది ఓటు వేశారు.

**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s. Shriram Finance Limited, **HANAMKONDA Branch**. I issue the following notice to general public. My client intends to grant loan to **ARURI ANITHA, W/O. ARURI SURESH,** Resident of H.No. 62-2-113, Kummarigudem, Kazipet (M), Dist. Warangal. by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes. Mortgages. Sale Agreements Court Attachments. Court Disputes ect., shall be informed to the address mentioned below in writing within 03 Days days from the date of this notice. Otherwise, later objections not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

R.C.C. Roof House Ground, First and Semi Finished Second Floor Upto Slab level with 12 Pillars and Open Place bearing G.W.M.C. H.No. 62-2-113, to an extent of 147.00 Sq.Yards (OR) 122.00 Sq.Mtrs., including R.C.C. Roof Ground Floor Plinth Area 734.00 Sq.Feet, R.C.C. Roof First Floor Plinth Area 844.00 Sq.Feets and Semi finished R.C.C. Roof Second floor Plinth Area 844.00 Sq.Feet, i.e. Total Plinth Area 2422.00 Sq.Feet, situated at S.C. Colony, Kummarigudem, Madikonda Revenue Village, Kazipet Mandal, Hanumakonda District (previously Hanamkonda Mandal, Warangal District), within the Extended Limits of Greater Warangal Municipal Corporation, within the Registration District Warangal and Jurisdiction of Joint Sub-Registrar Office Warangal (R.O.), and within the following boundaries: East: Open Plot of A. Prakash, West: H.No. 62-2-112 of A.Yellaiah, North: 12’-0” wide Road, South: Open Plot of A.Kumaraswamy.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT : KARIMNAGAR**

**ARB No. 81 of 2021**

**Between:-**
**M/s. Margadarsi Chit Fund Private Limited.,** Ramagundam. ...Disputant
AND
**CH. RANADHEER REDDY & Others** ...Opponents

NOTICE

To,

**O-1 CH. RANADHEER REDDY,** S/o. RAGHOTHAM REDDY, H.No. 2-5-68, B.K. Reddy Colony, Nakkala Gutta, Hanamkonda, Warangal Dist.,

**O-2 P. SHRAVAN KUMAR,** S/o. JAYAPAL RAO, H.No. 2-1-634/1, Gopalpur X Road, Warangal

**O-4 M. SANTHOSH RAO,** S/o. LAXMAN RAO, H.No. 1-7-1197/1198, Veda Residency, Advocate Colony, Hanamkonda, Warangal Dist.,

Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **11-12-2023** for your appearance. On that day you have to appear in person at 10-30 am before The Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.

Sd/- **DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR**
KARIMNAGAR.